# గుప్తధనం

## కొడవంటి నరసింహం



ప్రయోజన మనుద్దిశ్య న మందోపి ప్రవర్తతే—అన్నారు. ఒక్కొక్కరికి ఏదో చేద్దామనే ఉత్సాహం, విశేషాలు కనుక్కోవాలనే కుతూహలం ఉంటాయి. వాటికి మూలం ఆశేనా అంటే, కాదనిపిస్తుంది. ప్రయోజనంకన్నా, మనసులోని ఉద్దేశాన్ని కార్యరూపంలో చూసుకోవటంలోని సంతృప్తి బలవత్తరం కావచ్చు.

**లోకంలో** అనేక విధాల మానవులున్నారు—అనేక జాతులు, బహు భాషలు, పలు మతాలు, వివిధ కులాలు. ఇలా ఎన్ని విభేదాలున్నా, స్థూలంగా మానవులందరినీ ఉన్నవారనీ, లేనివారనీ రెండు తెగలుగా విభజించవచ్చు. ఇదేవిధంగా మానవులు పొందే అనుభూతులు పెక్కులైనా, స్థూలంగా వానిని బాధ, ఆనందం అనే రెండు ప్రాథమిక అనుభూతులుగా నిర్ణయం చేయవచ్చు. ప్రేమ, అనురాగం, దయ, ఉత్సాహం మొదలైన అనుభూతులన్నీ ఆనంద స్ఫోరకాలయినట్టే క్రోధం, ద్వేషం, జుగుప్స మొదలైనవి బాధా హేతువులవుతాయి. ఈ రోజుల్లో ఎక్కడ చూచినా నిరుద్యోగం, మింటినంటే ధరలు, ఒంటపట్టని ఆహారం, మందుదొరకని జాడ్యాలు మొదలైనవన్నీ కలిసి ప్రజానీకాన్ని బాధాపీడితం చేస్తున్నాయి. ఈ సమయంలో కష్టాలను, కన్నీళ్లను గూర్చిన కథలు చెబితేవినే ఓపిక ఎవరికుంటుంది?

అందుకని, మీ వినోదార్థం ఒక చక్కని కథ చెప్పడానికి నిశ్చయించేను. ఈ కథలోని సంఘటనలు చాలావరకు జరిగినవే అన్న విషయం మీ మనస్సులలో ఉంచుకొంటే, ముందు ముందు మీరుపొందే సంభ్రమాశ్చర్యాలు ద్విగుణీకృతమవుతాయి.

అనగాఅనగా, విశాఖ అనే పట్టణంలో, రాజా, రామ్మూర్తి, రాబర్ట్సు, రహిమానూ అనే నలుగురు స్నేహితులు ఉండేవారు. వాళ్లది, "ఏరా" అంటే, "ఏరా" అనుకొనేటంత మైత్రి. అసలు, వాళ్ల పేర్లల్లో మొదట 'రా' అని అక్షర సామ్యం ఉండటమే వాళ్ల ప్రగాఢ సుహృద్భావానికి కారణం అని కొందరు అక్షరజ్ఞులనేవాళ్లు. ఇలాఉండగా—

ఒక రోజు, రాజా రాబర్ట్సు ఇంటికి వగర్చుకొంటూ పరుగెత్తుకు వెళ్లేడు. అప్పుడు రాబర్ట్సు పడక కుర్చీలో కూని రాగాలు తీస్తున్నాడు. రాజా అమాంతంగా రాబర్ట్సు పక్క చతికిలబడి, "రాబర్ట్సూ, నా హార్ట్సూ" అన్నాడు గుండె అదుముకొంటూ.

"ఏమిట్రా, జా" అని రాబర్ట్సు కునికిపాటు నుండి లేచి అరవగా, "ఒరే! ఎన్నిసార్లు నీకు చెప్పానురా, నా పేరు అలా విరిచి 'ఏమిట్రా,జా' అని అనద్దని? జా ఏమిటిరా, నీ మొహం? నా మొహం చూస్తే జంతు లక్షణాలు గోచరిస్తున్నాయా ఏమిటి?" అని రాజా ఇంకా ఆయాసంగానే జవాబిచ్చేడు.

"ఇంతకీ నీ గొడవ ఏమిటి, చెప్పవోయ్?" అని రాబర్ట్సు ప్రశ్నించగా, "అది చెప్పడానికే వచ్చేను, నాయనా! నిన్న రాత్రినుండి ఒక్కలాగ నా హృదయం స్పందిస్తోంది, తెలుసా" అన్నాడు రాజా.


"హృదయస్పందనమే! అయితే త్వరగాచెప్పు. ఎవరా అమ్మాయి, ఏమా కథ?" అని రాబర్ట్సు అంటూ ఉండగా రామ్మూర్తి, రహిమాను "హల్లో" అంటూ ప్రత్యక్షమయ్యేరు. "రండ్రా రండి. మంచి సమయానికే వచ్చేరు. మన రాజా వాడి హృదయ స్పందన గూర్చి ఏదో చెబుతున్నాడు. రండి" అని రాబర్ట్సు వాళ్ల నాహ్వానించి, తాను కూర్చున్న పడకకుర్చీనుండి లేచి, దాని నొక మూలకు నెట్టి, ఒక చాప తెచ్చి పరిచేడు. దానిపై నలుగురూ ఆసీనులై సిగరెట్లు ముట్టించేరు. రహిమాను ఒక దమ్ములాగి, "రాజా, నీ కథ ఇప్పుడు చెప్పు. నీ హృదయం దోచిన హసీనా ఎవరో చెప్పు. మా సాహాయ్యం సంపూర్తిగా నీకు లభ్యమయ్యేలా చేస్తాము. చెప్పు, భాయీ!" అన్నాడు.

అప్పటికి రాజా తేరుకుని ఇలా అన్నాడు: "వాజమ్మల్లారా! హృదయం అనగానే ప్రణయం, అమ్మాయిలూ, విరహం—ఇవే స్ఫురించాలా? నన్ను పూర్తిగా చెప్పనివ్వరు కదా! నాకు గుండె నొప్పి వచ్చి ఉండకూడదా? చిత్రమైన వార్తవిని నా హృది ఊగిసలాడి ఉండరాదా? లేక బ్రహ్మాండమైన ఊహ ఒకటి మనస్సులో తళుక్కుమంటే ఆ ఉత్సాహంచేత హృదయం గంతులు వేసి ఉండవచ్చును కదా? అసలు సంగతి చెప్పనీయకుండా ప్రేమగోల ఏమిటిరా?"

"ఒరే, రాజా, నీ ఊక దంపుడు ఉపన్యాసం కట్టిపెట్టి, మా పొరపాటును మన్నించి అసలు విషయం విసిగించకుండా చెప్పు" అన్నాడు రాబర్ట్సు.

"ఏమీలేదురా! నిన్న రాత్రి ఏమీ తోచక పాత పుస్తకాలన్నీ తిరగవేస్తూ ఉంటే ఒక పాతకాలం డిటెక్టివు నవల దొరికింది. దానిని చదువుతుంటే బలే ఉత్సాహంగా ఉంది. కొండమీద ఒక రహస్య మందిరం. అందులో ధనంపాతూ, దానిని రక్షిస్తూ ఒక మరపామూ, నాయికాపహరణమూ, నాయక విజయమూ అన్నీ చక్కగా వర్ణించబడ్డాయి. ఆ నవల చదవగానే నా మెదడులో ఒక ఊహ మెదిలింది. మన ఊరికి ఉత్తరాన ఉన్న కొండమీద—కోటలాగకనిపిస్తూ ఉంటుంది, ఎప్పుడైనా చూసేరా? అది పదిహేనవ శతాబ్దిలో డచ్చివాళ్లు కట్టిన కోట. ఇప్పుడు శిథిలమై ఉందట"

చల్లగాలిచే గణేష్
'డిలైట్' ఫానులను వాడండి



అత్యుత్తమ ఇతర రకాలవలెనె యూనిట్ విద్యుచ్ఛక్తి వినియోగానికి ఎక్కువగా గాలి విస్తాయి.

ది గణేష్ ఫ్లోర్‌మిల్స్ కంపెనీ లిమిటెడ్
(ఎలక్ట్రికల్ డివిజన్)
64-65 పటేల్‌పర్ రోడ్డు, న్యూఢిల్లీ-15.

JWT/GFM/... 
గణేష్ ఫ్లోర్ మిల్స్ కం. లిమిటెడ్
2, తంబుచెట్టి వీధి, మద్రాసు—1.
ఫోన్: 21680
గణేష్ ఫ్లోర్ మిల్స్ కం. లిమిటెడ్,
[illegible], విజయవాడ - 1.
తెలంగాణాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
ప్రదీప్ ఎలక్ట్రిక్ కార్పొరేషన్,
రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్ (ఆం.ప్ర.)
విజయవాడకు డిస్ట్రిబ్యూటర్లు:
సన్‌రైజ్ ఎలెక్ట్రికల్స్,
[illegible]వీధి, విజయవాడ—1.
డి.జి.ఎస్.అండ్ డి.ఢిల్లీ, పంజాబు, మైసూర్ రేటు కంట్రాక్టుల ఆమోదించబడిన లిస్టులో ఉన్నవి.


# గుప్త ధనం

అని రాజా ఉత్సాహం వల్ల వచ్చిన ఆయాసం అప్పుపడగా, ఒకింత ఆగేడు.

"అయితే ఆ పాడుపడిన కోటలో కూడా ఒక ధనం పాతు ఉండవచ్చని నీ మస్తిష్కంలో మెరిసింది. అవునా?" అని రామ్మూర్తి అడిగేడు.

"అవునురా. సరిగ్గా పోల్చేవు. అవును, ఆ శిథిలాలలో గుప్తధనం ఎందుకు ఉండకూడదు? మనం నలుగురం ఆ కొండఎక్కి, ఆ ప్రదేశాలు పరిశోధించి, ఆ గుప్తధనాన్ని బహిర్గతం ఎందుకు చేయరాదు?" అన్నాడు రాజా.

వినగానే ముగ్గురూ పగలబడి నవ్వేసేరు. "ఒరేయ్, బంగారు రాజా! నీకు మెదడులో ఎక్కడో ఒక నరం వదులయింది. లేకపోతే— కథల్లో చదివినవన్నీ నిజ జీవితాల్లో ఊహించుకొని, వృథా ప్రయాసలకు లోనుకావడం బుద్ధిమంతుల లక్షణం కాదు సుమా!" అన్నాడు రాజయ్య.

"పోనీ, నువ్వన్నట్లే, ఆ పాడుపడిన కోటలో ఏదో ధనం నిక్షిప్తం అయి ఉందనే అనుకో. ఆ కొండమీదికి ఎంత మంది వెళ్లిరావడం లేదు? వాళ్లలో ఒక్కరికైనా నీకు తట్టిన ఆలోచన కలిగి ఉండదా? వాళ్లా ప్రాంతాన్ని తవ్విపోసి ఉండరా?" అని రహిమాన్ సందేహం వెలిబుచ్చేడు.

అప్పుడు రాజా ఇలా జవాబు చెప్పేడు: "నిజమే! ఎందరో కొండ ఎక్కేరు; ఆ శిథిలాలలోకి వెళ్లేరు. అంతమాత్రం చేత వాళ్లకీ ఊహ జనించి ఉండ నక్కరలేదు. ఉండినా, వాళ్లు ప్రయత్నించి ఉండక పోవచ్చు. ప్రయత్నించినా వాళ్లకేమీ లభ్యం అయివుండకపోవచ్చు. ఎవరికైనా, ఏదైనా దొరికేఉంటే, ఆ సంగతి ప్రజానీకం కథలుగా చెప్పుకోదా? అటువంటిదేమీ జరిగినట్లు తోచదు. కనక మనం నలుగురం కొండ ఎక్కాలి. మన బుద్ధిబలం ఉపయోగించి ధనం పాతు వెలికి తీయాలి."

"అసలు ధనం పాతు ఉంటే, లేపో!" అన్నాడో రహిమాన్.

"నిత్య శంకితుడా! కడుపులో చల్ల కదల కుండా కబుర్లు చెబుతుంటే ఏమీ దొరకదు. యత్నం చేయాలి. తర్వాత అల్లా దయ" అన్నాడు రాజా.

ఒక్క నిమిషం అంతా మౌనంగా ఉన్నారు. తరువాత "సరే, పోదాము" అని ఏకగ్రీవంగా తీర్మానం చేసేరు.

* * * *

రాజా ముళ్లపొదలను కొడవలితో ఛేదిస్తూ ముందు ఎక్కుతున్నాడు. వెనక, రాజయ్య పెద్ద వాలుబాగు భుజంమీద వేసుకుని అనుసరిస్తున్నాడు. అతని వెనుక రహిమాన్ ఒక టార్చిలైటు పట్టుకొని నడుస్తున్నాడు. చివర, రామ్మూర్తి ఒక తప్పాలె పట్టుకొని ఎక్కుతున్నాడు. అందరి చేతుల్లోనూ టిక్కట్లున్నాయి. అవి తింటూ, మధ్య మధ్య పానీయం గ్రోలుతూ, అడపా దడపా ధూమపానం చేస్తూ మెల్లగా కొండ ఎక్కుతున్నారు. మనిషి ఎత్తు పొదలు తప్ప పెద్ద చెట్లేమీ లేకపోయినా, ఆ పొదలూ, అందులోనుంచి కీచురాళ్ల రొదలూ, పక్కన పుట్టలూ, ఉండిఉండి బండరాళ్ల గుట్టలూ భయోత్పాదకంగానే ఉన్నాయి.

"ఒరేయ్, రాజా! ఈ కొండమీద చిరుత పులులు ఉంటాయట కదా! అవి ఎదురొస్తే ఏంచేస్తావురా, అన్నయ్యా?" అని రామ్మూర్తి వెనకనుండి రాగం తీసేడు.

"నోరు మూయరా, తమ్ముడయ్యా! నలుగురూ కలిసి ఉన్నంతవరకూ చిరుతపులి కాదుకదా, బెబ్బులి కూడా ఏమీ చేయలేదు. అయినా పగటి పూట అవి ఎక్కడో దాక్కుంటాయి. మన జోలికి రావులే" అని అభయమిచ్చేడు రాజా.

రెండు గంటల నలభైనాలుగు నిమిషాలు కొండ ఎక్కి, ఎట్టకేలకు శిఖరం చేరేరు.


పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17





పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మా భవిష్యత్తులో ఏమి జరుగబోవునది, మీ మనసులో ఉన్న పర్యవసానం గురించి, మీరు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరు వ్రాసి, మీ పూర్తి అడ్రసుతో వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిష శాస్త్రము ద్వారా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ నుండి 12 మాసములలోపు మీ యొక్క అదృష్టము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం, మంచిచెడ్డలు, వార్తలు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీవ్ర యాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ ధనలాభము మొదలగు వాని గురించి స్పష్టముగా వ్రాసి పంపగలము. రు. 1—25 న. పై. వి.పి. గా పంపగలము. వి.పి.చార్జీలు ప్రత్యేకం. దుష్ట గ్రహములేమైనా ఉన్నచో వాటి శాంతిని తెలుపగలము. వివరములు మా ఫ్రాంపైన పంపబడును. మీరు పంపిన ఫోటో మీకు తృప్తి గాలేని యెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. ... వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothishi (A.W.P.) P.B. 86, Jullundur City.

"అమ్మయ్య" అంటూ కొంతసేపు చతికిల బడ్డారు. మంచినీళ్ళు తాగి మళ్ళీ లేచారు. శిథిల దుర్గం చెంతకు వెళ్ళారు. అది చాలా పురాతన మైనది. ఒకపక్క పూర్తిగా నేలకూలిపోయింది. ఇంకొక పక్క గోడలు సగం, సగం విరిగిఉన్నాయి. మిగతా పక్కల కొన్ని గదులున్నాయి. కాని వానిలో దేనికీ పైన కప్పులేదు. పైకి చూస్తే నీలా కాశం విస్పష్టంగా కనిపిస్తున్నది.

నలుగురూ ఆ గదులలోకి వెళ్ళారు. గదులలో పిచ్చిమొక్కలు, కింద ఒత్తుగా పెరిగిన గడ్డి, మూలలలో చిన్న చిన్న పుట్టలు వాళ్ళను ఆహ్వా నించేయి. "రాజాబాబూ! ఎక్కడ తవ్వమంటావో చెప్పు" అని రామ్మూర్తి అనగా, "నాయనా, తొందర పడకు. ధనం పాతుకు సంబంధించిన 'ప్లాను' కూడా ఇక్కడే ఎక్కడో నిక్షిప్తమై ఉండాలి. ముందు దానిని వెదకాలి మనం. జాగ్ర త్తగా గోడలూ, సగుళ్ళూ పరిశీలించి చూడండి. ఏ గోడమీదనైనా చిత్రాక్షరాలూ, గూఢచిత్రాలూ ఉంటాయేమో చూడండి" అన్నాడు రాజా. "ఈ గోడల నిండా, ఇంతకు ముందు ఇక్కడికి వచ్చిన వాళ్ళ పేర్లు తప్ప ఇంకేమీ కనపడటంలేదు" అన్నాడు రహిమాన్. "అప్పుడే ఏముంది? పదండి, అవతలి గదిలోకి. అక్కడేముందో చూద్దాము" అని రాజా ముందుకు నడవగా, మిత్రులు అతనిని అనుసరించేరు. ఆ గదినిండా మనిషి ఎత్తు దుబ్బు పెరిగి ఉండటం వల్ల గోడల మీద ఏముందో కానరాలేదు. అంతేకాక, మిగతా గది గోడలకంటే ఈ గది గోడలు చాలా ఎత్తుగా ఉండటం మూలాన కొంచెం చీకటి గానూ ఉంది. రహిమాను టార్చివేసేడు. రాజా కొడవలితో దుబ్బులు తెగగొట్టడం ప్రారం భించేడు.

"రాజా, వృథా ప్రయాస ఎందుకురా?" అన్నాడు రాబర్టు. రాజా వినిపించుకోలేదు. 'నిశ్చి తార్థంలు వదలని నిపుణమతి'లా పట్టుదలతో చేస్తున్నాడు. నాలుగుగోడల మీద ఏవో బొమ్మలు గోచరించేయి. రాజా ఉత్సాహంతో "అదిగో, బొమ్మలు. వానిలోనే రహస్యం దాగి ఉంటుంది" అంటూ దుబ్బులన్నిటినీ పూర్తిగా నరికివేసేడు. మిత్రులందరూ కలిసి ఆగదినిశుభ్రం చేసేరు. "పదండి. అంత స్పష్టంగా లేవు బొమ్మలు, రహిమాన్! ఆ టార్చిలైట్ ఇలా ఇయ్యి. దగ్గర నుండి చూద్దాము" అని రాజా టార్చివేసేడు.

ఒక గోడమీద మనిషి పాదాలు నాలుగుచిత్రించి ఉన్నాయి. దాని పక్క గోడమీద వలయం, దాని మధ్య ఒక బిందువు గీసి ఉన్నాయి. ఇంకో గోడ మీద తవ్వుగోల చిత్రించి ఉంది. నాలుగవ గోడ మీద '?' అని ఉంది. "దీని భావమేమి తెలుసు



మదిర - ముదిత

చిత్రం—పై. శాలయ్య (నారాయణరావుపేట)

లేక?" అన్నాడు రాబర్టు. రాజా నొసలుచిట్లించి, కొంచెంసేపు ఆలోచించి, "ఇంత సులభంగా ఉందే, ఈ రహస్య చిత్ర సమస్య! నాలుగు పాదాలు అంటే నాలుగు అడుగులు. వలయం, కేంద్రం గది మధ్య అని సూచిస్తున్నాయి. తవ్వుగోల గోయితవ్వమని తెలుపుతున్నది. అంటే గది మధ్యలో నాలు గడుగుల లోతుగా ఒక గోయి తవ్వమని భావం. అప్పుడు లభ్యమయ్యేది ఏమిటో చెప్పకుండా ప్రశ్నార్థకంగా వదిలివేయబడింది" అన్నాడు.

రామ్మూర్తినుండి తవ్వుగోల తీసుకొని రాజా, ఉజ్జాయింపుగా ఎదురెదురు గోడల మధ్యనుండి రెండు గీతలు గీసేడు. రెండు గీతలూ ఒకదాని నొకటి కలుసుకున్న బిందువే ఆ గదికి కేంద్రం అని రాజా రేఖా గణిత శాస్త్రరీత్యా సిద్ధాంతీక రించేడు. ఆ కేంద్రం చుట్టూ వలయాకారంగా గీచి తవ్వడం ఆరంభించేడు. ఒకరి తరువాత ఒకరు వంతులు వేసుకుని నలుగురూ ఒక పెద్ద గోయి తవ్వేరు. అకస్మాత్తుగా ఒక చిన్న సీసా కంట బడగానే తవ్వడం ఆపేరు. ఆ సీసాలో తెల్లటి పదార్థం ఏదో ఉంది.

"ఇంత కష్టపడితే దొరికిన ధనం ఇదా?" అని నిట్టూర్చేడు రహిమాన్.

"అలా బెంబేలు పడకోయ్, తండ్రీ. ఆ తెల్లటి వస్తువు కాగితపు మడత అయివుంటుంది. అసలు 'ప్లాను' అదే అయి ఉంటుంది. అందుకే గోడమీది బొమ్మలు తేలికగా ఉన్నాయి" అంటూ రాజా వంగి ఆ సీసాను పైకి తీయ బోయేడు.

"ఒరేయ్, రాజా, ఆగరా! దానిని ముట్టు కోకు. దయ్యాలను భూస్థాపితం చేస్తారని మా బామ్మ చెప్పేది. కొంపతీసి ఎవరైనా మాంత్రి కుడు ఒక దయ్యాన్ని ఆ సీసాలో బంధించి భూస్థాపితంచేసి, 'గోడమీది బొమ్మల వల్ల ఎవరైనా తవ్వి బయటకు తీస్తేనే నీకు స్వేచ్ఛ' అని శాసించి ఉంటే—ఇప్పుడా సీసాను నువ్వు బయటికి తీసి మూతతీస్తే, దయ్యం బయట పడి మనలను పట్టుకొని పీక్కుతింటేనో?" అన్నాడు రామ్మూర్తి గాభరాగా.

"దయ్యాలూ లేవు, భూతాలూ లేవు. తీయ వోయ్, రాజా" అన్నాడు రాబర్టు.

రాజా సీసా పైకి తీసేడు. మూత తిప్పేడు. తిరగలేదు. నేలనేసి కొట్టేడు. చితకలేదు.

"తప్పక దయ్యం సీసాయే. అందుకే అంత గట్టిగా ఉంది" అంటూ రామ్మూర్తి ఆంజనేయ దండకం ప్రారంభించేడు.

రాజా దగ్గర సీసా పుచ్చుకొని రాబర్టు నేల మీద ఉంచి, తవ్వుగోలతో రెండు మూడు దెబ్బలు కొట్టేడు. సీసా చితకలేదు కానీ, మూత ఊడి వచ్చింది. రామ్మూర్తి కళ్ళు మూసుకున్నాడు. సీసాలోనుంచి దట్టమైన పొగ ఏదీ బయట పడలేదు. రాబర్టు సీసాలోనుండి వేళ్ళతో, లోని పదార్థం వెలికి తీసేడు. అది ఒక కాగితపు మడత. గుప్తధనం ప్లాను!

ఆత్రంగా విప్పేడు. స్పందించే హృదయా లతో నలుగురూ ఒకేసారి ఆ కాగితంలో ఏముందో అని చూసేరు. ఆ కాగితంమీద ఇలా వ్రాసి ఉంది:

"1950 ఆగస్టు 15 నాడు 'వినోదసంఘం' సభ్యులు పది మంది ఈ కొండ ఎక్కిన గుర్తుగా ఇది వదులుతున్నాము. మేముగీచిన బొమ్మల ద్వారా దీనిని కనుగొన్నవారు, మా వినోద ప్రక్రి యకు మమ్ములను క్షమించెదరుగాక." ★